నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
10 | శుక్రవారం 20 జూన్ 2025 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

ముగిసిన శిక్షణ తరగతులు

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న 108 ఉద్యోగులు

మంచిర్యాల అర్బన్, జూన్ 19 : జిల్లా కేంద్రం లోని ఎంసీహెచ్‌లో మంచిర్యాల-కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల 108 ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్ర ప్రధాన 108 కార్యాలయ అధికారులు గజేందర్ ప్రమోద్, వాహనాల సాంకేతిక రాష్ట్ర ప్రధాన కార్యాలయ ప్రధాన అధికారి సూర్యనారాయణ, రాజు ఆధ్వర్యంలో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, సీపీఆర్‌ల గురించి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. 108 సేవలు అందించడంలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని కొనియాడారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతలైన ఈఎంటీలు పోచన్న (చెన్నూర్), జాడి స్వరూప (వేమనపల్లి)లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల 108 వాహనాల ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల-నిర్మల్-ఆసిఫాబాద్ జిల్లాల 108 కార్యనిర్వాహణాధికారులు సంపత్, లింగాచారి, సతీశ్ పాల్గొన్నారు.

రైతులకు బిల్లులివ్వాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు బీ అనిత

జన్నారం, జూన్ 19 : దుకాణా యజమానులు ఎరువులు, విత్త నాలు కొనుగోలు చేసే రైతులకు బిల్లులివ్వాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు బీ అనిత సూచించారు. గురువారం జన్నా రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతులు రసీదులు, వాటి బ్యాగులను తమ వద్ద భద్ర పరుచుకోవాలని, తీసుకెళ్లిన విత్తనాలు మొలకెత్తకుంటే వ్యవసాయ శాఖ అధికారులు.. లేక డీల రలను సంప్రదించాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు వేయడం వల్ల భూమికి నత్రజని అందుతుందని, దీనివల్ల రెండు బస్తాల యూరియాను తక్కువగా వాడుకోవాల్సి ఉంటుందన్నారు. రైతులందరూ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఆమె వెంట ఏవో సంగీత ఉన్నారు.

కబ్జా కోరల్లో కాగజ్‌నగర్

సంజీవయ్య కాలనీలో కబ్జా కారణంగా విస్తీర్ణం తగ్గిన ప్రధాన కాలువ

కాగజ్‌నగర్ పట్టణంలో నాలాను ఆక్రమించి కట్టిన పాఠశాలను కూల్చేస్తున్న మున్సిపల్ అధికారులు

నాలాను ఆక్రమించి నిర్మాణం చేపట్టిన ఓ ప్రైవేటు కళాశాల

పట్టణంలోని విలువైన ప్రభుత్వ స్థలాలు స్వాహా

- రాజకీయ అండదండలు.. అధికారుల సహకారంతోనే కబ్జాలు!
- నాలాలను సైతం వదలని వైనం
- ప్రధాన కాలువ పొడవునా ఇరువైపులా ఆక్రమించడంతో వెళ్లని వర్షపు నీరు
- యేటా వానకాలంలో జలమయమవుతున్న కాలనీలు.. ఇండ్లలోకి చేరుతున్న వరద
- తాజాగా ఓ పాఠశాల చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తొలగించిన మున్సిపల్ సిబ్బంది

కాగజ్‌నగర్ పట్టణంలో నాలాను ఆక్రమించి కట్టిన పాఠశాలను కూల్చేస్తున్న మున్సిపల్ అధికారులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ (నమస్తే తెలంగాణ)/ కాగజ్‌నగర్, జూన్ 19 : కాగజ్‌నగర్ పట్టంలోని విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి. రాజకీయ అండదండ లున్న కొందరు నాలాల వెంబడి ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడంతో పాటు మురుగు కాలువలను సైతం పూడ్చేసి నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ప్రధాన కాలువ కాగజ్‌నగర్ పట్ట ణంలో నుంచి రైల్వే ట్రాక్ వరకు వెళ్తుంది. వివిధ కాలనీల్లోని మురుగు నీటి కాలువలను ఈ ప్రధాన కాలువకు అనుసం ధానం చేశారు. సుమారు 30 అడుగుల వెడల్పుగల ఈ ప్రధాన కాలువ పొడవునా ఇరువైపులా ఆక్రమించడంతో ప్రస్తుతం.. అది 10 అడుగులకు తగ్గింది. ఎన్‌టీఆర్ చౌరస్తా మొదలుకొని.. ఇండస్ట్రియల్ ఏరియా, కాగజ్‌నర్ సీహెచ్‌సీ సమీపంలో, పక్కన ఉన్న ఫంక్షన్ హాల్ వరకూ ప్రధాన కాలు వకు ఇరువైపులా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు.

అధికారులు-నాయకుల ప్రమేయం!

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ స్థలాలు, మురుగు కాలువల కబ్జాల వెనుక అధికారు లతో పాటు నాయకుల ప్రమేయమున్నట్లు ఆరోప ణలు వస్తున్నాయి. పట్టణంలోని ప్రధాన కాలువ ఆక్రమ ణకు గురికాగా విస్తీర్ణం తగ్గిపోయింది. యేటా వర్షాకాలంలో వరద వెళ్లలేక ఇండ్లలోకి చేరుతున్నది. ప్రతిసారీ ద్వారకాన గర్, సంజీవయ్య కాలనీ, నౌగం బస్తీ తదితర కాలనీలు జల మయమయ్యాయి. యేటా వానకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలాలు కబ్జాలకు గురవు తున్నా.. వరదల వల్ల ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

మిగతా ఆక్రమణల సంగతేమిటి..

కాగజ్‌నగర్ పట్టణంలోని విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్ర మణలకు గురైనా.. నాలాలు స్వాహా చేసినా ఇంతకాలం చూసీచూడనట్లు వ్యవహరించిన మున్సిపల్ అధికారులు గురువారం ఓ అక్రమ నిర్మాణాన్ని కూల్చేశారు. పట్ట ణంలోని వీఐపీ పాఠశాల నాలపై చేపట్టిన అక్రమ నిర్మా ణాన్ని తొలగించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందకపో యినా సర్వే చేసి.. కూలగొట్టామని కాగజ్‌నగర్ టౌన్‌ప్లానర్ యశ్వంత్ తెలిపారు. ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి ప్రారంభ మయ్యే ప్రధాన నాలా ఇండస్ట్రియల్ ఏరియా, కాగజ్‌నర్ సీహెచ్‌సీ సమీపంలో, పక్కన ఉన్న ఫంక్షన్ హాల్ వరకు ఆక్ర మణల్లోనే ఉంది. నాలా ప్రారంభం నుంచి చివరి వరకూ ఆక్రమించి పక్కా నిర్మాణాలు చేపట్టారు. అధికారులకు చిత్త శుద్ధి ఉంటే ఈ ఆక్రమణలన్నింటినీ తొలగించాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు.

ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు

కాగజ్‌నగర్ పట్టణంలో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురయ్యాయి. పట్టంలోని సంజీవయ్య కాలనీ నాలాను కబ్జా చేశారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. అదేవిధంగా ద్వారకానగర్ కాలనీలో ధోభీఘాట్ సైతం కబ్జాకు గురైంది. పట్టణంలోని నాలాలను కబ్జా చేయడం వల్ల విస్తీర్ణం తగ్గి వర్షాకాలంలో వరద వెళ్లడం లేదు. ఇండ్లలోకి వచ్చి చేరుతున్నది. ఇకనైనా అధికారులు స్పందించాలి.

- నక్క మనోహర్, మాజీ కౌన్సిలర్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ

కబ్జా చేసినట్లు తేలితే తప్పనిసరిగా తొలగిస్తాం

కాగజ్‌నగర్ పట్టణంలో అన్ని ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నాం. ఎక్కడైనా ప్రభుత్వ స్థలంకానీ, నాలాలు కానీ ఆక్రమించినట్లు తేలితే తప్పనిసరిగా తొలగిస్తాం. కబ్జాలపై మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. మేము చేపట్టిన సర్వేలో వీఐపీ స్కూల్ యాజమాన్యం నాలాను కబ్జాచేసి కట్టినట్లు తేలింది. అందుకే గురువారం కూల్చేశాం. నాలా మొత్తం సర్వే చేస్తున్నాం. కబ్జాల నుంచి కాలువను కాపాడుతాం.

-అంజయ్య, మున్సిపల్ కమిషనర్, కాగజ్‌నగర్

48.6 కిలోల నకిలీ విత్తనాలు పట్టివేత

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు

జైపూర్/కోటపల్లి, జూన్ 19 : కోట పల్లి మండ లం రాపన్‌పల్లి అంత ర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో 48.6 కిలోల పత్తి విత్తనాలు పట్టుకు న్నట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జైపూర్ ఏసీపీ కార్యాలయంలో చెన్నూ ర్ సీఐ దేవేం దర్‌రావు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నమ్మ దగిన సమాచారం మేరకు కోటపల్లి పోలీ సులు, వ్యవసాయాధికారులు కలిసి బుధ వారం సాయంత్రం రాపన్‌పల్లి వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, కారులో రూ. 1,45, 800 విలువగల నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు కని పించాయి. వీటిని తరలిస్తున్న జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఊడెం అలియాస్ గూడ మనోహర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రలోని సిరోంచకు చెందిన చింతవార్ శ్రీనివాస్, సింగిడివార్ నరేశ్ పారిపోయారు. మనోహర్ రెడ్డిని విచారించగా నాగపూర్‌లోని గుర్తు తెలి యని వ్యక్తి వద్ద ఈ విత్తనాలు కొనుగోలు చేసి నట్లు తెలిపాడు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కోటపల్లి ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పిల్లి శ్రీనివాస్, శ్యాం, తిరుపతిరెడ్డి ఏసీపీ అభినందించారు.

సాగును అడ్డుకోవడంపై ఆగ్రహం

- నార్లాపూర్‌లో ఫారెస్ట్ అధికారులు, రైతుల మధ్య వాగ్వాదం
- పట్టాలున్నా పంటలు వేయనివ్వరా అంటూ అంకుసాపూర్ గ్రామస్తుల మండిపాటు

కాగజ్‌నగర్, జూన్ 19 : మండలంలోని నార్లాపూర్‌లో గురువారం సాగు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారు లపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకుసాపూర్ రైతులు శంకర్, సోనేరా వుకు సంబంధించి భూములు నార్లా పూర్ గ్రామ శివారులో ఉన్నాయి. ట్రాక్టర్ ద్వారా దుక్కులు దున్నుతుండ గా, అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్ట్ భూములు దున్నడానికి వీల్లేదని అడ్డగిం చగా, రైతులు వారితో వాగ్వాదానికి దిగారు. ఏళ్ల తరబడి భూములు సాగు చేస్తున్నామని, రెవెన్యూ శాఖ నుంచి పట్టాలున్నాయని, ప్రభుత్వ పథకాలు సైతం అమలవుతున్నాయని రైతులు స్పష్టం చేశారు. అయినా అటవీ శాఖ అధికారులు వినకుండా అడ్డుకున్నారు. ఏదైనా ఉంటే కార్యాలయానికి వచ్చి మాట్లాడుకోవాలని చెప్పడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు అన్నారు. ఆయన అంకుసాపూర్‌కు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

అటవీ శాఖ అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

రెవెన్యూ పట్టాలున్నా భూముల్లో సాగు ను అడ్డుకోవడం, కేసు పెడుతామని బెదిరించడం సరికాదని, సాగును అడ్డు కుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తా మని హెచ్చరించారు. మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, గ్రామస్తులు ఉన్నారు.

పునఃప్రారంభానికి ఉత్తర్వులు

ఉత్తర్వులు తీసుకుంటున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 19 : జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠ శాల పునః ప్రారంభానికి ఐటీడీఏ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోవలక్ష్మి ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదురుగా ఉన్న ఆశ్రమ క్రీడా పాఠశాల ఏర్పాటులో భాగంగా వాంకిడికి తరలించగా, అక్కడ వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్‌తో పాటు గిరిజన శాఖ కమిషనర్‌కు తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని, తిరిగి జిల్లా కేంద్రాల్లోనే ఆశ్రమ పాఠశాల ప్రారంభించడానికి ఉత్తర్వులు విడుదల చేశారని చెప్పారు.

రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి

ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 19 : రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరి ష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. గురువారం తుంపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించారు. దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరా లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం గురించి ఉపా ధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ రియాజ్ అలీ, విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, నాయబ్ తహసీల్దార్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయాలి

టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

సీసీసీ నస్పూర్, జూన్ 19 : మెడికల్ బోర్డులో నష్టపోయిన 65 మంది కార్మికులకు సింగరేణి యాజమాన్యం న్యాయం చేయా లని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేశ్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ప్రధాన దవాఖానలో ఈ ఏడాది మార్చి 21న నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డులో 65 మంది కార్మికులను అయ్యర్ రిపై కోసం నిమ్స్, గాంధీ, తదితర కార్పొరేట్ హాస్పిటళ్లకు పంపించారని, వీరిని ఇప్పటి వరకు మెడికల్ బోర్డు పెట్టి పిలవకపోవడం వల్ల వారు ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మని, యాజమాన్యం వెంటనే స్పందించి వీరందరికీ సగం జీతం ఇవ్వాలని కోరారు.

మంచిర్యాలలో బీఆర్ఎస్‌వీ లీడర్‌పై దాడి

దవాఖానలో చికిత్స పొందుతున్న దగ్గుల మధును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు

- తీవ్రంగా గాయపడిన దగ్గుల మధు
- నాకేమైనా జరిగితే ఎమ్మెల్యే పీఎస్ఆర్‌దే పూర్తి బాధ్యతన్న బాధితుడు
- నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిళ్ల వేణును అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబం డిమాండ్
- కాంగ్రెస్ గూండాల పనేనన్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల, జూన్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యా లలో గురువారం రాత్రి బీఆర్ఎస్‌వీ నాయకుడు దగ్గుల మధుపై దాడి జరిగింది. దాడి నుంచి తప్పించుకున్న బాధితుడు స్థానిక బైపాస్ రోడ్డులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో కాసేపు తల దాచుకొని, అనంతరం బీఆర్ఎస్ నాయకులకు ఫోన్ చేసి చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే ఈ దాడి కాంగ్రెస్ గూండాల పనేని బీఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. బాధితుడు దగ్గుల మధు మాట ల్లోనే.. 'కాంగ్రెస్ నాయకుడు నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిళ్ల వేణు, నేను ఇద్దరూ క్లాస్‌మేట్స్. ఆ సానిహిత్యంతో ఇద్దరూ కలిసి గురువారం దావత్ చేసుకున్నాం. దావత్ అయిపోయాక నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో వంశీ అనే వ్యక్తి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాడని, దానికి పర్మిషన్ తీసుకునేందు కని వేణు బైపాస్ రోడ్డులోని సైట్ (ఎమ్మెల్యే పీఎస్ఆర్ ప్రధాన అనుచురుడిగా పేరున్న వ్యక్తి ఉండే ప్రాంతానికి) తీసుకెళ్లాడు. అప్ప టికీ నేను రానని చెప్పినా వినకుండా బలవంతం చేశాడు. వెళ్లేట ప్పటికే అక్కడ అరికె రాకేశ్, కుమార్, వంశీ ఉన్నారు. వెళ్లగానే హాకీ స్టిక్స్‌తో నాపై విచక్షణ రహితంగా దాడి చేశారు. గతంలోనూ 2024 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం రోజున ఇదే బ్యాచ్ తనపై దాడి చేశారు. అప్పుడు నా కుటుంబం గురించి ఆలో చించి పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. కానీ, ఈ రోజు మరోసారి దాడి చేశారు. నాకు ఐదు నెలల చిన్న పాప ఉందని చెప్తున్నా విన కుండా దారుణంగా కొట్టారు' అని బోరుమన్నాడు. తనకు ఏం జరిగినా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు (పీ ఎస్ఆర్) పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మంచిర్యాలలో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరాడు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వేడు కున్నాడు. తన కుటుంబంలో తనొక్కడినే మగ పిల్లాడినని, తనకు ఐదు నెలల పాప ఉందని, దయచేసి తనను ఇబ్బందులకు గురి చేయొద్దని చేతులు ఎత్తి మొక్కాడు. కేవలం కేసీఆర్, కేటీఆర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నడిపెల్లి విజిత్‌రావు వెంట తిరిగినందుకే తనకీ శిక్ష అని, తన లాంటి విద్యార్థి నాయకులకు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని వాపోయాడు. పోలీసుల నుంచి సైతం తనకు హాని ఉందని, గతంలోనూ దాడికి గురైన వారిపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిం చారని బాధితుడు ఆరోపిం చాడు. చేతులు ఎత్తి దండం పెడుతున్నా.. తనకు న్యాయం చేయాలంటూ దగ్గుల మధు మాట్లాడిన వీడి యాలు స్థానిక సోషల్ మీడి యాలో వైరల్‌గా మారాయి. విషయం తెలుసుకున్న బాధితుడి కుటుంబ సభ్యులు ప్రభుత్వ దవాఖానకు చేరుకొని దగ్గుల మధుపై పక్కా పథకం ప్రకారమే దాడి చేశారని ఆరోపించారు. దాడికి కార కుడైన సుర్మిళ్ల వేణును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మధుకు ఏదైనా జరగరానిది జరిగితే తామంతా ఆత్మహత్య చేసు కుంటామని బోరుమన్నారు. గతంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయ కులు మధుకు ఫోన్లు చేసి బెదిరించారంటూ వాపోయారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మీడియాకు విజ్ఞప్తి చేశారు.

దాడిలో గాయపడిన దగ్గుల మధు కుమార్

కాంగ్రెస్ గూండాల పనే : నడిపెల్లి విజిత్‌రావు

విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు మంచిర్యాల దవాఖానకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. స్థాని కంగా ఉండే ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లి సీటీ స్కాన్ చేయిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మధుపై దాడి కాంగ్రెస్ గూండాల పనే అన్నారు. దీనికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే పీఎస్ఆర్ తీసుకోవాలని స్పష్టం చేశారు. పథకం ప్రకారమే నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు దాడి చేయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే ఊరుకోబోమని, మధుకు ఏదైనా జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరిం చారు. దాడికి కారకులైన వారిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిపోర్ట్స్ వచ్చాక వైద్యులతో సంప్రదించి మధుకు మెరుగైన చికిత్స అందేలా చూస్తామన్నారు.

పోలీసుల కాళ్ల మీద పడి న్యాయం చేయాలని వేడుకుంటున్న మధు తల్లి